పాలిసెట్‌లోనూ బాలికల సత్తా

- 88% బాలికలు, 80% బాలురు క్వాలిఫై
- టాపర్లుగా గోరుగంటి శ్రీజ, టీ లాస్యశ్రీ
- ఎంపీసీలో టాప్-8లో ఏడుగురు బాలికలే..
- ఎంబైపీసీలో టాప్-8లో ఐదుగురు బాలికలే
- మొత్తంగా 84.33% విద్యార్థుల ఉత్తీర్ణత

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ) : పాలిటెక్నిక్‌లోనూ బాలికలే సత్తా చాటారు. 45,773 మంది బాలికలకు 40,528(88.54%) మంది బాలికలు అర్హత సాధించారు. ఇక 53,085 బాలురకు 42,836(80.69%) మంది క్వాలిఫై అయ్యారు. డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ (పాలిటెక్నిక్) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ పాలిసెట్ ఫలితాలను శనివారం మాసాబ్‌ట్యాంక్‌లోని సాంకేతిక విద్యామండలి కార్యాలయంలో సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన విడుదల చేశారు. పాలిసెట్‌లో ఈ సారి మొత్తంగా 84.33% విద్యార్థులు అర్హత సాధించారు. 1,06,716 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 98,858 మంది పరీక్ష రాశారు. వీరిలో 83,364(84.33%) క్వాలిఫై అయ్యారు. విభాగాల వారీగా తీసుకుంటే ఎంపీసీలో 81.88%, ఎంబైపీసీలో 84.33% విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. 120 మార్కులకు పాలిసెట్ పరీక్ష నిర్వహించగా, 36 మార్కులొస్తే క్వాలిఫై అయినట్టు లెక్క. ఎస్సీ క్యాటగిరీలో 18,039 ఎస్సీ విద్యార్థులకు 18,037, ఎస్టీ క్యాటగిరీలో 7,459 మందికి మొత్తం విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీ వారికి ఒక మార్కు వచ్చినా క్వాలిఫై అయినట్టే లెక్క. ఎస్సీ క్యాటగిరీలో ఇద్దరు విద్యార్థులు ఒక మార్కు కూడా తెచ్చుకోలేకపోయారు. జూలైలో సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహించే అవకాశాలున్నాయి.

ఎంపీసీ విభాగం టాపర్లు

పేరు (జిల్లా)	మార్కులు
గోరుగంటి శ్రీజ (సూర్యాపేట)	120
తూమాటి లాస్యశ్రీ (ఖమ్మం)	120
వుండ్యాల కౌశిక్ నారాయణ (మహబూబ్‌నగర్)	120
వీసవరం దీక్షిక (సంగారెడ్డి)	120
షేక్ ఇఫ్రా తస్నీమ్ (సూర్యాపేట)	119
జాదవ్ రిషి ఆరాధ్య (నిర్మల్)	119
పోగుల సాత్విక (పెద్దపల్లి)	119
కాజా హరిదీప్(ఖమ్మం)	119

ఎంబైపీసీ టాపర్లు

పేరు (జిల్లా)	మార్కులు
గోరుగంటి శ్రీజ (సూర్యాపేట)	120
తూమాటి లాస్యశ్రీ (ఖమ్మం)	120
షేక్ ఇఫ్రా తస్నీమ్ (సూర్యాపేట)	119
వుండ్యాల కౌశిక్ నారాయణ (మహబూబ్‌నగర్)	119
చెట్ల షేక్ మహమూద్ అష్పక్ (హైదరాబాద్)	118
బింగి విఖ్యాత్ (జగిత్యాల)	118
పోగుల సాత్విక (పెద్దపల్లి)	118
వీసవరం దీక్షిక (సంగారెడ్డి)	118

అక్కడా.. ఇక్కడా ఒక్కరే

పాలిసెట్‌లో రెండు విభాగాలుండగా రెంటింటిలోనూ విద్యార్థులు సత్తాచాటారు. టాపర్లుగా నిలిచారు. గోరుగంటి శ్రీజ, తూమాటి లాస్యశ్రీ ఎంపీసీ, ఎంబైపీసీలో రెండింటిలోనూ మొదటి రెండు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. టాప్-8 జాబితాలో షేక్ ఇఫ్రా తస్నీమ్, వుండ్యాల కౌశిక్ నారాయణ, వీసవరం దీక్షిక, పోగుల సాత్విక ఎంపీసీ, ఎంబైపీసీలోనూ టాపర్లుగా నిలిచారు. ఎంపీసీలో టాప్-8లో ఒక్క బాలుడు ఉండగా, మిగతా ఏడుగురు బాలికలే. ఎంబైపీసీ విభాగంలో టాప్-8 ర్యాంకర్లలో ఐదుగురు బాలికలుంటే, ముగ్గురు బాలురున్నారు. నిరుటికంటే ఎంపీసీలో ఉత్తీర్ణత శాతం తగ్గగా, ఎంబైపీసీలో పెరిగింది.

విదేశీ విద్య పథకం నిధులను విడుదల చేయాలి

బ్రాహ్మణ పరిషత్ సెక్రటరీకి న్యాయవాది రేవంత్ వినతి

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టిన వివేకానంద విదేశీ విద్య పథకానికి వెంటనే నిధులు విడుదల చేయాలని న్యాయవాది కారుపోతుల రేవంత్ కోరారు. శనివారం ఆయన బ్రాహ్మణ పరిషత్ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. జనవరి 2023లో 300 మంది విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు పత్రాలిచ్చినా.. నిధులు విడుదల కాకపోవడంతో స్టూడెంట్స్ ఫీజులు కట్టుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.

ఈ నెల 30న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC CINEMAS శ్రీలక్ష్మి ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ | SVC CINEMAS శివశక్తి ఎ/సి - కాప్రా
SVC CINEMAS సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | SVC CINEMAS ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
SVC CINEMAS యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ | శ్రీ సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | టివన్‌ఆర్ - కొంపల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఐనాక్స్ - బంజారాహిల్స్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | ఎం.పి.మాల్ - కాచిగూడ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | సత్యవెక్టిస్ మాల్స్ - కవాడిగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | అశోక ఎ/సి - వైజంక్షన్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | ఎఎంఆర్ - మౌలాలి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | ఎఎంబి - గచ్చిబౌలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | టివోలి - సికింద్రాబాద్
లులు మాల్ - కూకట్‌పల్లి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
CCPL - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | జెపి ఎ/సి - చందానగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | స్కైమాల్ - సనత్‌నగర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట | సాయిరంగ 70ఎంఎం-మియాపూర్
తాళ్ళూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐల్ | బిఆర్ హైటెక్ 70-మాదాపూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల | విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ | సెవ్వెన్షన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్
రాజ్యలక్ష్మి 70ఎంఎం-ఉప్పల్ | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ
లక్ష్మి కళామందిర్ - ఆల్వాల్ | ఏషియన్ స్వప్న 70ఎంఎం-కాటేదాన్
అలంకార్ - లంగర్‌హౌజ్ | శ్రీప్రేమ 70ఎంఎం-తుక్కుగూడ
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ | గణేష్ 70ఎంఎం-శంషాబాద్
సంపూర్ణ 70 - వనస్థలిపురం | ముకుంద్ 70ఎంఎం-మేడ్చల్
వైజయంతి 70-నాచారం | మరియు మీ అభిమాన థియేటర్లలో

SUPER HIT... నేడే చూచండి



ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.05AM 3.10PM | లులు మాల్ - కూకట్‌పల్లి 11.45AM 5.00PM | అశోక ఎ/సి - వైజంక్షన్ 1.45 PM | మీరజ్ సినిమాస్- దిల్‌సుఖ్‌నగర్ 2.10 PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.20, 5.10PM | సినీప్లానెట్ ఎ/సి - మల్కాజ్‌గిరి 12.00, 5.00 PM | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 11.00AM 7.15PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,4.30,10.30
PVR గలేరియా - పంజాగుట్ట 2.00, 7.55PM | ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.45 PM | ఎఎంబి-గచ్చిబౌలి 10.30AM 7.15PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 1.35,4.30,7.30
PVR పరంమాల్- కూకట్‌పల్లి 12.00, 8.10 PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.10AM 10.20PM | సినీమార్ట్ - ఆర్.సి పురం 10.35,1.35,7.30,10.35 | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.45,1.35,7.35
PVR పివిఆర్ - మూసారంబాగ్ 2.20 PM | సత్యవెక్టిస్‌మాల్ - కవాడిగూడ 2.10 PM | సినీప్రైడ్ - మూసాపేట్ 2.45, 6.15 PM | జెపి ఎ/సి - చందానగర్ 10.45,1.35,4.30,10.35

BLOCK BUSTER నేడే చూచండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15 AM 6.15 PM
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | అలంకార్ 70 ఎంఎం ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | ఇంద్రనాగేంద్ర -కర్మన్‌ఘాట్11.00,6.00
తాళ్ళూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐల్ 11.00,2.00,6.00,9.00 | జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
MYTHRI విమల్ ఎ/సి - బాలానగర్ 11.30 AM 6.50 PM | సవ్వెన్షన్ -ఖైరతాబాద్ 11.30,6.30
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 2.15,6.00 | సాయిరంగ -మియాపూర్ 11.15,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | విఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30 | సర్దార్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,3.00
బిఆర్ హైటెక్ ఎ/సి - మాదాపూర్ 2.00,6.00 | స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
గణేష్70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ తమిళ్: 9.25 AM 8.00 PM | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.25,10.50, తమిళ్: 4.05 | జిపిఆర్ - కూకట్‌పల్లి 4.30 PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 7.25 PM | ఎఎంబి - గచ్చిబౌలి 10.20,10.35 తమిళ్: 3.10 | ఏషియన్‌రాధిక - కాప్రా 10.50,4.40,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00AM,10.00PM | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,7.30PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,4.35,7.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,7.20 PM | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00AM,7.30PM | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.25,6.20,9.35
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.00,7.30 తమిళ్: 4.35 | మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00AM,7.30PM | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
PVR గలేరియా - పంజాగుట్ట 2.05,10.20PM | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.25 PM | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.55,5.00 PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05 AM,7.50 PM | లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.25 PM | (తమిళ్) 8.00,11.00 PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.10 AM,7.50 PM | ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00AM,7.40PM | షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.15 PM
PVR ప్రెస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 11.15 AM,7.40 PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 4.50AM,10.40PM | స్కైమాల్ - సనత్‌నగర్ 2.00,7.30 PM | టివోలి - సికింద్రాబాద్ 1.50,7.30 PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00AM,10.50PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 10.50AM,7.50PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 5.30,10.30 PM | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.10,1.45,4.30,10.20
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.00AM,11.00PM | సత్యవెక్టిస్ మాల్ - కవాడిగూడ 2.15,10.40 PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.15,4.30,7.30PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.15,4.25,10.20
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 5.00,10.50PM | అశోక ఎ/సి - వైజంక్షన్ 4.50, 10.30 PM | సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,1.50,7.25,10.25 | జెపి ఎ/సి - చందానగర్ 10.40,1.25,7.20,10.35
AMR ఎఎంఆర్ - మౌలాలి 11.00,4.15 తమిళ్: 10.00 | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,4.15,10.20,10.30

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

దేవి 70-ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
సంధ్య 70-ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ | AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
సంధ్య 35-ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ | ఏషియన్ స్వప్న 70ఎంఎం-కాటేదాన్
అర్జున్ 70-కూకట్‌పల్లి | తాళ్ళూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐల్
విశ్వనాథ్ 70-కూకట్‌పల్లి | CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ఎస్‌విసి ఈశ్వర్ 70-అత్తాపూర్ | సెవ్వెన్షన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్
వెంకటరమణ పద్మావతి 70-కాచిగూడ | శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
తారకరామ 70-కాచిగూడ | శ్రీరాములు - మూసాపేట్
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి | అలంకార్ 70-లంగర్‌హౌస్
సాయిరంగ 70ఎంఎం-మియాపూర్ | ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మి - 70ఎంఎం-శంషాబాద్
బిఆర్ హైటెక్ 70-మాదాపూర్ | గణేష్ 70ఎంఎం-శంషాబాద్
భుజంగ 70-జీడిమెట్ల | రాజ్యలక్ష్మి 70ఎంఎం-ఉప్పల్
సుష్మ 70ఎంఎం-వనస్థలిపురం | వైజయంతి 70-నాచారం
విజేత 70ఎంఎం-బోరబండ | శ్రీరమణ 35- అంబర్‌పేట్
ముకుంద్ 70ఎంఎం-మేడ్చల్ | విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ | విమల్ ఎ/సి - బాలానగర్
SVC CINEMAS శ్రీలక్ష్మి - కర్మన్‌ఘట్ | శ్రీకృష్ణ చిత్రమందిర్ - ఉప్పల్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ఏషియన్‌రాధిక - కాప్రా | షా కాంప్లెక్స్ - చింతల్
AMB ఎఎంబి - గచ్చిబౌలి | ఎఎంఆర్ - మౌలాలి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
ఎం.జె.ఆర్ - నారపల్లి | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | స్కైమాల్ - సనత్‌నగర్
జిపిఆర్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
జెపి ఎ/సి - చందానగర్
GLOBAL CINEMAS LLP RELEASE

జూమ్ మీటింగ్ గంటలోనే ఖతం..

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): గంటలు గంటలు జూమ్ మీటింగ్స్‌తో సతాయించిన విద్యాశాఖ అధికారుల్లో మార్పువచ్చింది. శనివారం జూమ్ మీటింగ్‌ను గంటలోనే పూర్తి చేశారు. టీచర్లశిక్షణపై విద్యాశాఖ అధికారులు ప్రతీ రోజు జూమ్ మీటింగ్‌లో సమీక్షిస్తున్న విషయంగా, రాత్రి 9:30వరకు డీఈవోలు, ఎంఈవోలతో సమీక్షిస్తున్నారు. ఇదేవిషయంపై 'టార్చర్ భరించలేకపోతున్నం' శీర్షిక పేరుతో కథనం ప్రచురితమైంది. దీంతో శనివారం గంట సేపట్లోనే సమావేశాన్ని ముగించేశారు.

నేడు ఈసెట్ ఫలితాలు

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ) : పాలిటెక్నిక్, బీఎస్సీ గణితం కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీ ఈసెట్ ఫలితాలు ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు విడుదలకానున్నాయి. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ ఫలితాలను విడుదల చేయనున్నారు.

అడ్వాన్స్‌డ్ ఇంటర్‌లో ఐదు మాల్‌ప్రాక్టీస్ కేసులు

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో శనివారం ఐదు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. వరంగల్, జనగామలో ఒక్కొక్కరు, వికారాబాద్‌లో ముగ్గురు విద్యార్థులను అధికారులు డిబార్ చేశారు. శనివారం నాటి పరీక్షకు 12వేల మంది గైర్హాజరయ్యారని అధికారులు తెలిపారు.

బీసీ గురుకులాల్లో ఇంటర్ అడ్మిషన్ల జాబితా విడుదల

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలోని జూనియర్ కాలేజీల్లో 2025-26 విద్యాసంవత్సరం అడ్మిషన్ల కోసం ఎంపికైన విద్యార్థుల జాబితాను శనివారం ప్రకటించారు. విద్యార్థుల జాబితా https:// mjptbcwreis.telangana.gov.in,https://mjpabcwreis.cgg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నదని సొసైటీ సెక్రటరీ సైదులు తెలిపారు. టెన్త్ మార్కుల ఆధారంగా సీట్లు కేటాయించినట్టు వెల్లడించారు. 130బాలుర కాలేజీల్లో 11,360 సీట్లు, 127 బాలికల కాలేజీల్లో 10,720 సీట్లు కలిపి మొత్తం 22,080 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్లో 22,080 మందిని ఎంపిక చేసినట్టు తెలిపారు.

నేడు డీఈఈసెట్ ఎగ్జామ్

- ఈసారి 43వేల మంది దరఖాస్తు
- డీఈఎల్‌ఈడీ కోర్సుకు డిమాండ్
- నిరుడు 50% కూడా సీట్లు నిండని వైనం

హైదరాబాద్, మే 24 (నమస్తేతెలంగాణ) : డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్‌ఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్‌ఈ) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే డీఈఈసెట్ పరీక్ష ఆదివారం జరగనున్నది. ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9:45 గంటలు, మధ్యాహ్నం 2:45 గంటలకే పరీక్ష కేంద్రాల గేట్లు మూసేస్తామని అధికారులు ప్రకటించారు. ఇన్నాళ్లు డిమాండ్ లేక డీలాపడిన డీఈఎల్‌ఈడీ కోర్సుకు ఇప్పుడు ఊహకందనంత డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది డీఈఈసెట్‌కు 43,616 మంది దరఖాస్తు చేశారు. ముఖ్యంగా సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులకు డీఈఎల్‌ఈడీ కోర్సు పూర్తిచేసిన వారే అర్హులు కావడంతో దరఖాస్తు లెక్కువ వచ్చాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నిరుడు మొత్తం 3,600 సీట్లుండగా, 50% సీట్లు కూడా నిండలేదు. మొదటి విడతలో 1,063, రెండో విడతలో 325 మంది విద్యార్థులు మాత్రమే సీట్లు పొంది కాలేజీల్లో రిపోర్ట్‌చేశారు. డిమాండ్ లేక కాలేజీలు క్రమంగా మూతబడుతున్నాయి.

ఫార్మసీ ఫీజు బకాయిలు 550 కోట్లు

- రీయింబర్స్‌మెంట్ బకాయిపడ్డ సర్కారు
- తక్షణమే విడుదల చేయాలని కాలేజీల యాజమాన్యాల డిమాండ్

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ) : ఫార్మసీ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 550కోట్లు బకాయిపడ్డది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద సర్కారు ఈ కాలేజీలకు రూపాయి కూడా చెల్లించలేదు. దీంతో కాలేజీలను నడపడం తమ వల్ల కావడంలేదంటూ యాజమాన్యాలు చేతులెత్తేస్తున్నాయి. రాష్ట్రంలో 113 ప్రైవేట్ ఫార్మసీ కాలేజీలున్నాయి. 70వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మరో ఏడు ప్రభుత్వ ఫార్మసీ కాలేజీలుండగా వీటిల్లో 1,500 మంది విద్యార్థులున్నారు. 55వేల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోటాలోనే సీట్లు పొందారు. ఏటా రూ.200 కోట్ల వరకు రీయింబర్స్‌మెంట్ కింద సర్కారు చెల్లించాల్సి ఉంది. కొంతకాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించకపోవడంతో రూ. 550కోట్ల బకాయిలు పేరుకుపోయాయని కాలేజీల యాజమాన్యాలంటున్నాయి. ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రెండు, మూడు విడతల్లో విడుదల చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఇంతవరకు రూపాయి కూడా విడుదల చేయలేదు. ఫార్మసీ కాలేజీల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ఫార్మసీ కళాశాలల యాజమాన్యాల సంఘం డిమాండ్ చేసింది. బకాయిలు పేరుకుపోవడంతో జీతాలు చెల్లించలేకపోతున్నామని, నాణ్యతపై ప్రభావం చూపుతున్నదని సంఘం నేతలు కే రాందాస్, పుల్లా రమేశ్‌బాబు ఆవేదన వ్యక్తంచేశారు.

ఎవరెస్ట్ అడ్వెంచర్ క్యాంపునకు గురుకుల విద్యార్థులు

- బేస్ క్యాంప్‌లో 20మందికి ట్రెక్కింగ్ శిక్షణ
- మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

హైదరాబాద్, మే24 (నమస్తే తెలంగాణ): ఎవరెస్టు శిఖరం బేస్ క్యాంపులో నిర్వహించనున్న అడ్వెంచర్ క్యాంపునకు బీసీ గురుకులాలకు చెందిన 20మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఆదివారం జూన్10 వరకు అక్కడ నిర్వహించనున్న ట్రెక్కింగ్‌లో పాల్గొననున్నారు. బేస్ క్యాంప్ ట్రెక్కింగ్ కోసం భువనగిరిలోని రాక్ క్లైంబింగ్ స్కూల్‌లో చిన్న వయసులోనే ఎవరెస్ట్ అధిరోహించిన మాలవత్ పూర్ణ, రాకేశ్ నేతృత్వంలో రెండు రోజులపాటు 200 మంది గురుకుల విద్యార్థులకు శిక్షణ ఇప్పించారు. అందులో ప్రతిభ కనబరిచిన 20 మందిని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ట్రెక్కింగ్‌కు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సొసైటీ కార్యదర్శి సైదులు శనివారం మెడల్స్‌తో సత్కరించారు. శిక్షణలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

నాలుగు రోజులు ఆగితే.. నా సత్తా తెలిసేది!

ఎన్ఐఏ విచారణలో సిరాజ్ సమాధానం

హైదరాబాద్, మే 24 (నమస్తే తెలంగాణ): ఎన్ఐఏ, పోలీసు కస్టడీలో ఉన్న ఉగ్రవాదులు సిరాజ్, సమీర్ దర్యాప్తు అధికారులకు దురుసుగా సమాధానం ఇస్తున్నట్టు తెలిసింది. 'మీరు ఇంకా నాలుగు రోజులు ఆగి ఉంటే.. నా సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసేది' అని కాలుపై కాలువేసుకొని సిరాజ్ పొగరుగా సమాధానం ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం. గతంలోనే హైదరాబాద్‌లో మకాం వేసిన సిరాజ్, సమీర్ కలిసి ఐదు చోట్ల రెక్కీ నిర్వహించినట్టు పోలీసులు గుర్తించారు. హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో సైతం వారు రెక్కీ నిర్వహించినట్టు తెలిపింది. వారు ఇచ్చిన సమాచారం మేరకు వరంగల్‌కు చెందిన ఫర్హాన్ మొయినుద్దీన్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల వ